రమ్య గ్రౌండ్స్‌లో ప్రభుత్వ పాఠశాల స్థల పరిశీలనలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

ట్రాఫిక్ పోలీసు అధికారితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

అభివృద్ధికి అడ్డు పడొద్దు

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు
- ప్రభుత్వ పాఠశాల స్థలంలో బోర్డుల ఏర్పాటు సరికాదు
- తక్షణమే తొలగించాలని డిమాండ్

మియాపూర్, డిసెంబర్ 24: ప్రజల సౌకర్యమే ధ్యేయంగా ముందుకు సాగుతుండగా అడుగడుగునా అడ్డుపడుతున్నారని.. దీనిని ఏమాత్రం సహించేది లేదని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా ప్రయోజనం కోసం గత ప్రభుత్వ హయాంలో కేటాయించుకున్న స్థలాల్లో హౌజింగ్ బోర్డు అధికారులు ఏర్పాటు చేసిన బోర్డులను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. కేపీహెచ్‌బీ కాలనీ రమ్యగ్రౌండ్‌లో గత ప్రభుత్వం హయాంలో వదిలిన 10 శాతం స్థలంలో ప్రభుత్వ పాఠశాల నిర్మాణం కోసం కేటాయించిన స్థలంలో హౌసింగ్ బోర్డు ఏర్పాటు చేసిన బోర్డులను ఎమ్మెల్యే కృష్ణారావు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేవాలయాలు, విద్యాసంస్థలు, పార్కుల ఏర్పాటుకు కేటాయించిన 10 శాతం స్థలంలో పాఠశాల నిర్మాణం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. వీటిలో హౌసింగ్ బోర్డు అధికారులు ఏర్పాటు చేసిన బోర్డులను వెంటనే తొలగించాలని లేని పక్షంలో ఆ సంస్థ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ప్రభుత్వానికి చేతనైతే అభివృద్ధి చేయాలే తప్ప చేస్తున్న మంచి పనులకు అడ్డు పడవద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు, మాజీ కార్పొరేటర్ బాబూరావు, గౌసుద్దీన్, సాయిబాబా చౌదరి, శ్యామల రాజు, గోపి, లక్ష్మీరాజు, లత, రాము, వెంకటరెడ్డి, తులసీ రెడ్డి, కచ్చిన్ తదితరులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారులను ఆదుకుంటాం..

ఎన్నో సంవత్సరాలుగా ఫుట్‌పాత్‌లపై జీవనం సాగిస్తున్న నిరుపేదల పట్ల జీహెచ్ఎంసీ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు కనికరం లేకుండా వ్యవహరించటం సరైంది కాదని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. చిరు పనులతో కుటుంబాలను పోషించుకుంటున్న వారి డబ్బాలను తొలగించటం అత్యంత దౌర్భాగ్యమైన చర్య అన్నారు. ఈ మేరకు మంగళవారం కేపీహెచ్‌బీ కాలనీ 9వ ఫేజ్ నుంచి 5వ ఫేజ్ వరకు ఫుట్‌పాత్‌పై తొలగించిన డబ్బాల ప్రాంతాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రహదారులపై చిరు వ్యాపారాలతో బతికే పేదల జోలికొస్తే సహించేది లేదని తేల్చిచెప్పారు. పేదలకు అండగా నిలబడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు, మాజీ కార్పొరేటర్ బాబూరావు, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌టీపీ నిర్మాణ పనులు పరిశీలన..

బాలాజీ నగర్ డివిజన్ రెయిన్‌బో విస్టాస్ వద్ద ఏర్పాటు చేస్తున్న ఎస్‌టీపీ నిర్మాణ పనులను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ బాబూరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్‌టీపీ నిర్మాణ పనుల్లో అధికారుల అలసత్వం వల్ల తీవ్ర జాప్యం ఏర్పడుతుందన్నారు. ఆయా విభాగాలను సమన్వయం చేసుకుని పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ అధ్యక్షులు గౌసుద్దీన్, ప్రభాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే..

మియాపూర్, డిసెంబర్ 24: క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్రిస్టయన్ సోదరులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

జేఎన్‌టీయూహెచ్ అలుమ్ని గోడ పత్రిక ఆవిష్కరణ

మియాపూర్, డిసెంబర్ 24: జేఎన్‌టీయూహెచ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 8, 9 తేదీల్లో నిర్వహించనున్న గ్లోబల్ అలుమ్ని మీట్‌కు సంబంధించిన గోడ పత్రికను ఇన్‌చార్జి వీసీ ప్రొఫెసర్ డాక్టర్ బాలకృష్ణారెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ వెంకటేశ్వర్‌రావు మంగళవారం విశ్వవిద్యాయలంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న జేఎన్‌టీయూ పూర్వ విద్యార్థులు ఈ అలుమ్ని ద్వారా ఒకే వేదికపై కలుసుకుని పరస్పరం అనుభవాలు పంచుకునేలా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాళ్లు డాక్టర్ నర్సింహారెడ్డి, డాక్టర్ సింధు, అలుమ్ని డైరెక్టర్ డాక్టర్ సురేశ్‌కుమార్, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ క్రాంతి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

శిల్పారామంలో కొనసాగుతున్న ఆలిండియా క్రాఫ్ట్స్ మేళాలో భాగంగా నిర్వహిస్తున్న సాంస్కృతిక ప్రదర్శనలు మంగళవారం పలు ప్రాంతాల నుంచి విచ్చేసిన కళాకారుల ప్రదర్శనలు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. దుబాయ్ నుంచి విచ్చేసిన భరతనాట్య కళాకారిణి అమృత వినోద్ తన శిష్య బృందంతో కలిసి ప్రదర్శించిన పలు అంశాలు ఆకట్టుకోగా, కూచిపూడి నృత్య కారిణి సుధామాల శిష్య బృందం తమ ప్రదర్శనలతో అలరించారు. అనంతరం సౌత్‌జోన్ కల్చరల్ సెంటర్ తంజావూర్ ఆధ్వర్యంలో వెస్ట్‌బెంగాల్‌కు చెందిన జానపద నృత్యం పురూలియా చౌ టీం లీడర్ రూప్‌చంద్ బృందం ప్రదర్శించిన తీరు ప్రత్యేకంగా ఆకట్టుకున్నది.

– కొండాపూర్, డిసెంబర్ 24

నిత్యం ప్రజలకు అందుబాటులో: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

దుండిగల్, డిసెంబర్ 24: నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కానికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు అన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలువురు ప్రజా ప్రతినిధులు, ప్రజలు శంభీపూర్ కార్యాలయంలో కలిసి.. స్థానికంగా నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

మహిళలు గొప్ప నాయకులు

- వైశ్య లైమ్ లైట్ అవార్డుల ప్రదానం

మాదాపూర్, డిసెంబర్ 24: మహిళలు గొప్ప నాయకులు.. మల్టీ టాస్కింగ్, బహు విధి వారికి సహజంగా వస్తుందని వైశ్య లైమ్ లైట్ అవార్డ్స్ వ్యవస్థాపకుడు శివకుమార్ ఎమ్మడి తెలిపారు. మాదాపూర్‌లోని హెచ్ఐసీసీలో సోమవారం రాత్రి వైశ్య లైమ్ లైట్ అవార్డుల ప్రదానోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలు గొప్ప నాయకులని.. వైశ్య స్త్రీలు ఎవరికంటే తక్కువ కాదని చెప్పారు. దురదృష్టవశాత్తు వారికి ప్రోత్సాహం పొందడానికి ఫోరమ్ లేదని, వైశ్య సమాజంలోని మహిళలను గుర్తించి వారిని ప్రోత్సహించేందుకు వైశ్య లైమ్ లైట్ అవార్డులను తీసుకొచ్చిందని.. ఇందులో భాగంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన పవవురు మహిళలు అనగా మొదటి పైలట్ మధు కృష్ణ, అనురాధ, దుబాయ్ నుంచి సీనియర్ న్యాయవాది, మెలోడి మేకర్ అరుణాసుబ్బారావు, సౌత్ ఇండియా ఫిల్మ్ ఇండస్ట్రీలో ఫస్ట్ లేడీ ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ దీప్తి మట్టలకు ఈ అవార్డులను ప్రదానం చేయడం జరిగింది.

జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన వైశ్య లైమ్ లైట్ అవార్డ్స్ వ్యవస్థాపకుడు శివకుమార్ ఎమ్మడి

పేట్‌బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయా శాఖల అధికారులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

ఆత్మగౌరవానికి డబుల్ ఇండ్లు

- పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలి
- కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్
- పలు విభాగాల అధికారులతో సమావేశం

కుత్బుల్లాపూర్, డిసెంబర్ 24: నిరుపేదలు ఆత్మగౌరవంతో బతకాలన్న సంకల్పంతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నేతృత్వంలో విశాలమైన గదులతో కూడిన రెండు పడకల ఇండ్లను పూర్తి చేశామని.. సకాలంలో పెండింగ్ పనులు పూర్తి చేయాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం పేట్‌బషీరాబాద్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పలు విభాగాల అధికారులతో సమీక్షాసమావేశం నిర్వహించారు. దుండిగల్ డి.పోచంపల్లి, బాచుపల్లి డబుల్ బెడ్‌రూం ఇండ్లలో తాగునీరు, విద్యుత్ సదుపాయాలు, రోడ్లతో పాటు మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు జక్కుల కృష్ణయాదవ్, జక్కుల విజయశ్రీనివాస్, గోపాల్‌రెడ్డి, పాక్స్ డైరెక్టర్ ఎల్లకంటి శ్రీను, నల్తూరి కృష్ణ, మేడ్చల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రవీందర్‌యాదవ్, హౌసింగ్ బోర్డు ఇంజినీరింగ్ ఈఈ పీవీ రవీందర్, డీఈలు మారుతి, నరసయ్య, విద్యుత్ శాఖ డీఈఈ సత్తెమ్మ, ఏఈ సీహెచ్.రమేశ్, జీహెచ్ఎంసీ ఈఈ లక్ష్మి, గణేశ్, డీఈ పాపమ్మ, దుండిగల్ ఏఈ సురేందర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ ఆంథోని హైస్కూల్‌లో క్రిస్మస్ వేడుకలు

త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డికి మొక్కను బహూకరిస్తున్న స్కూల్ ప్రతినిధులు

కుత్బుల్లాపూర్, డిసెంబరు 24: కొంపల్లిలోని సెయింట్ ఆంథోని హైస్కూల్‌లో మంగళవారం జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని.. క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల వేషధారణ, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సుందరరాజు, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు అరుల్‌రాజు, మల్లవరపు ధన్‌రాజు, నరిశెట్టి నిఖిత్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE II ADDL. DISTRICT AND SESSIONS JUDGE-CUM-I ADDL.FAMILY COURT: MEDCHAL-MALKAJGIRI DIST. AT MEDCHAL
G.W.O.P.No. 30 OF 2024

BETWEEN:
P.Asha Latha, W/o. Late Narayana Ramanuja Vijaya Saradhi Samudrala Sriman, Age: 42 years, Occ: House wife, R/o. C/o. Madhusudhana Rao, B205, 2nd Floor, Casagrand Amethyst, No. 9; ELOCT AVENUE MAIN ROAD, SHOLINGANALLUR, Uthandi, Kancheepuram, Tamil Nadu- 600 119, Mob: 99403 28779.

IN THE MATTER OF MINOR
Master Venkata Ranga Achyuth Samudrala (MINOR), S/o. Late Narayana Ramanuja Vijaya Saradhi Samudrala Sriman, Age: 16 years, Occ: Student, R/o. C/o. Madhusudhana Rao, B205, 2nd Floor, Casagrand Amethyst, No. 9, ELOCT AVENUE MAIN ROAD, SHOLINGANALLUR, Uthandi, Kancheepuram, Tamil Nadu-600 119.
...Petitioner

AND
To whomsoever it may concern
...Respondent

NOTICE
To
Whomsoever It May Concern
this is to inform to the general public, that the above named petitioners have filed the petition filed under section 8 (2) of hindu minority and guardianship act,1956 r/w section 29 of the guardian and wards act, 1890, for permission to sell the minor's share in the immovable property in respect of late late Narayana Ramanuja Vijaya Saradhi Samudrala Sriman, who died on 15/02/2019. if anybody having any objection or interest can appear in person or through advocate before the above said court on 16/01/2025 at 10.30 a.m. failing which the matter will be decided as per law. hence this notice.

SUIT SCHEDULE OF THE PROPERTY
All that Semi-Finished Flat No.203, in Second Floor, with Built-up Area of 1690 Sq. Feet (including common area), and 80.0 Sq. Feet Car parking, along with an undivided share of Land Admeasuring 59.0 Sq.Yards or 40.96 Sq.Mtrs. (Out of 360.0 Sq. Yards), of "RUKMINI RESIDENCY" on open place, in Survey No.243 Part, Situated at Nizampet village and Gram Panchayat, Qutubullapur Mandal, Ranga Reddy District, standing in the name of Minor Petitioner bounded by: **Boundaries of Open Place:** North: Land of N.Raju, South: Land of N.Shankaraiah, East: 22'-0" Wide Road, West: Land of Borra Venkaiah; **Boundaries for Flat No. 203:** North: Open to Sky, South: Corridor, Staircase & Lift, East: Open to Sky and West: Open to Sky. Obtained vide Registered Sale Deed No. 856/2007, Registered at SRO Quthubullapur, Rangareddy Dist., Hyderabad.

// BY ORDER OF THE COURT //
KOTA KALPANA, VARALAKSHMI and KALYANKAR TEJA, Advocates
MOB: 9963550318.
M/s. I WIN IP Services, Flat No. 202, Siva Rama Krishna Mansion, Above State Bank of India, Allwyn Colony, Kukatpally, Hyderabad-500 072, Telangana, India.

కంపెనీ యాజమాన్యంతో నూతన వేతన ఒప్పందం చేసుకుంటున్న యూనియన్ అధ్యక్షుడు చింతల నాగరాజు, తదితరులు

కార్మికులకు అండగా ఉంటూ.. ఆదుకుంటా..

జీడిమెట్ల, డిసెంబర్ 24: కార్మికులకు అండగా ఉంటూ.. ఆదుకుంటానని థర్మో కేబుల్ యూనియన్ అధ్యక్షుడు చింతల నాగరాజు తెలిపారు. మంగళవారం జీడిమెట్ల పారిశ్రామిక వాడలో థర్మ కేబుల్ కంపెనీలో నూతన వేతన ఒప్పందాన్ని ఆర్టీసీ ఎక్స్ రోడ్డులోని డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ శ్యాం సుందర్ రాజు సమక్షంలో చేసుకున్నారు. ఈ సందర్భంగా మూడు సంవత్సరాలకు గాను రూ.10.000 ముగ్గురు కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజ్ చేసుకున్నారని తెలిపారు. సంవత్సరానికి రెండు జతల డ్రస్సులు, రెండు జతల బూట్లు, టూర్ అలవెన్స్, ఫ్యామిలీ మెంబర్స్‌కు సంవత్సరానికి రూ.2 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్, ఒక నెల జీతం బోనస్ షిఫ్ట్ అలవెన్స్, వీడియో పాయింట్ ఇస్తామని కంపెనీ యజమాన్యం అగ్రిమెంట్ ద్వారా లిఖిత పూర్వకంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కంపెనీ వైస్ ప్రెసిడెంట్ రమేశ్ వర్మ, హెచ్ ఆర్ అడ్మిన్ మనోహర్ హెగ్డే, తదితరులు పాల్గొన్నారు.

మాదాపూర్, డిసెంబర్ 24: ఆసియాలోనే అత్యంత పేరుగాంచిన కల్వరీ టెంపుల్ క్రిస్మస్ వేడుకలకు ముస్తాబైంది. మిరుమిట్లు గొలిపే వెలుగులతో కల్వరీ టెంపుల్ చూడముచ్చటగా భక్తులను ఆకర్షిస్తున్నది. క్రిస్మస్ పర్వదినం నేపథ్యంలో భక్తులందరికి ప్రార్థన వేళలు అందుబాటులో ఉండేలా నాలుగు సర్వీస్‌లను ఏర్పాటు చేయనున్నారు. కల్వరీ వ్యవస్థాపకులు, డాక్టర్ పి.సతీశ్ కుమార్ విచ్చేసి భక్తులకు క్రీస్తు నాటికగు గురించి సందేశాన్ని అందించనున్నారు. ఇందులో ప్రత్యేకించి క్రీస్తు జన్మ నాటిక, క్యాండిల్ లైట్‌తో పాటు ఆసియాలోనే అతి పెద్దదైన 100 అడుగుల ఎత్తులో ఏర్పాటు చేయనున్న క్రిస్మస్ ట్రీ వంటివి ప్రత్యేక ఆకర్షణగా నిలువనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ప్రముఖులు కోదండరాం, అందెశ్రీ, పాశం యాదగిరి, స్వామిగౌడ్, తదితరులు

టీజీడబ్లూపీఎఫ్ ఆధ్వర్యంలో కవులకు సన్మానం

శేరిలింగంపల్లి, డిసెంబర్ 24: తెలంగాణ ప్రభుత్వ మహిళా పెన్షనర్ల ఫోరం అధ్వర్యంలో తెలంగాణ ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించిన కవులు, గేయ రచయితలను ఘనంగా సన్మానించారు. గచ్చిబౌలిలోని టీన్జీవోస్ కాలనీలో మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కోదండరాం ఎమ్మెల్సీ, ప్రముఖ గేయ రచయిత అందెశ్రీ, ప్రముఖ పాత్రికేయులు పాశం యాదగిరి, కవి, గేయ రచయిత జయరాజ్, ప్రముఖ శిల్పి ఎక్కా యాదగిరిని ఈ సందర్భంగా సన్మానించారు. టీఎన్జీవో మాజీ అధ్యక్షుడు స్వామిగౌడ్, నాయకులు విఠల్, తెలంగాణ ప్రభుత్వ మహిళా పెన్షనర్ల ఫోరం చైర్‌పర్సన్ ఉమాదేవి, కన్వీనర్ నాగమాంబ, కో-చైర్‌పర్సన్ ధనలక్ష్మితో పాటు పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి యోగా పోటీల్లో రాణించాలి

జీడిమెట్ల, డిసెంబర్ 24: రాష్ట్ర స్థాయి యోగా పోటీల్లో రాణించి మేడ్చల్ జిల్లాకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర చైర్మన్ మర్రి లక్ష్మణ్ రెడ్డి సూచించారు. సీఎం కప్ యోగా కాంపిటిషన్‌లో భాగంగా మంగళవారం చింతల్‌లోని సెయింట్ మార్టిన్ హై స్కూల్‌లో జరిగిన మేడ్చల్ జిల్లా స్థాయి పోటీల్లో విజేతలుగా నిలిచిన యోగాసన ప్లేయర్స్‌కి సర్టిఫికేట్స్, మెడల్స్‌ను జనరల్ సెక్రటరీ నందనం కృపాకర్‌తో కలిసి పంపిణీ చేశారు. అనంతరం విజేతలచే యోగాసనా ట్రెడిషనల్, యోగాసనాలు, ఆర్టిస్టిక్ సబ్ జూనియర్, జూనియర్స్, సీనియర్స్ విజేతలచే యోగాసనా ప్రదర్శనలు చేశారు. డీవైఎస్ ఓ మేడ్చల్ రామ్ గోపాల్ రావు నేతృత్వంలో ఈ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూర్య ప్రకాశ్, సత్యనారాయణ, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు సర్టిఫికెట్లు, మెడల్స్ అందజేసిన యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర చైర్మన్ మర్రి లక్ష్మణ్ రెడ్డి

కుత్బుల్లాపూర్‌లో సత్‌జ్ఞాన్ హైస్కూల్ ఆవరణలో క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని కేక్ కట్ చేస్తున్న స్కూల్ కరస్పాండెంట్ చింతల మల్లేశ్, విద్యార్థులు, తదితరులు

సత్‌జ్ఞాన్ హైస్కూల్‌లో..

కుత్బుల్లాపూర్, డిసెంబర్ 24: కుత్బుల్లాపూర్ సత్‌జ్ఞాన్ హైస్కూల్ ఆవరణలో క్రిస్మస్ వేడుకలు మంగళవారం విద్యార్థులు ఘనంగా జరుపుకొన్నారు. రంగురంగుల దుస్తులను అలంకరించి, వివిధ వేషధారణలో విద్యార్థులు వేసిన నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ లయన్ చింతల్ మల్లేశ్ నేతృత్వంలో కేక్ కట్ చేసి క్రిస్మస్ గొప్పతనాన్ని విద్యార్థులకు చాటి చెప్పారు. విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.